మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

## వ్యవసాయ పునరుజ్జీవనానికి శ్రీకారం



2లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 114   శుక్రవారం   10 - 10 - 2025   పేజీలు: 8   వెల: 4

# మర్యాదపూర్వక భేటీలు







### - ఎమ్పీ బైరెడ్డి శబరి,కెడిసిసి ఛైర్మెన్ డి.విష్ణువర్ధన్ రెడ్డిలను కలిసిన డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర

(మన గళం,కర్నూలు ఆటోనగర్) : ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర గురువారం పలువురు ప్రముఖ నేతలతో భేటీ అయ్యారు. నంద్యాల ఎమ్పీ బైరెడ్డి శబరిని ఆయన కలిశారు. నగర శివార్లలోని ఆటోనగర్ లో ఉన్న ఎమ్పీ నివాసంలో డైరెక్టర్ రాఘవేంద్ర ఎమ్పీ బైరెడ్డి శబరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్పీకి శాలువా కప్పి,పూల కుండీని అందజేశారు. అనంతరం నగరంలోని స్థానిక నెహ్రూ నగర్ లో కెడిసిసి ఛైర్మెన్ డి.విష్ణువర్ధన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ కు శాలువా కప్పి,పూల కుండీని అందజేశారు.



**- జిల్లా కలెక్టర్ ను కలిసిన డైరెక్డర్ నగరూరు రాఘేవంద్ర**

ఏ.పీ.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ అట్టాడ సిరిని మర్యాదపూర్వకంగా కలిశారు. కేడీసీపీ ఛైర్మెన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి, టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డితో కలిసి నగరూరు రాఘవేంద్ర జిల్లా కలెక్టర్ ను కలిసి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా పూలకుండిని కలెక్టర్ కు అందజేశారు. అదేవిధంగా టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డిని నగరూరు రాఘవేంద్ర సన్మానించారు. తిక్కారెడ్డికి పూలకుండీ అందజేసి శాలువాతో సత్కరించారు.

## నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ ప్రారంభం



- మెట్రోపాలిటన్ ప్రాంతానికి నూతన శ్వాస
- ఆధునిక నిర్మాణ సౌందర్యం
- కనెక్టివిటీ మరియు వాణిజ్యాభివృద్ధి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మన గళం, ముంబై : ముంబై మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి చరిత్రలో నేటి రోజు ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం తొలి దశను ఘనంగా ప్రారంభించారు. ఈ మహత్తర ప్రాజెక్ట్ భారతదేశ పట్టణాభివృద్ధికి, ఆర్థిక పురోగతికి కొత్త దారులు తెరవనుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ?19,650 కోట్ల భారీ

2 లో..

## మంత్రి నిర్మలా సీతారామన్‌తో టీజీ దంపతుల భేటీ



మనగళం, కర్నూలు సిటీ : రాజ్యసభ మాజీ సభ్యుడు టీ.జీ.వెంకటేష్ దంపతులు మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం అయోధ్యలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను వారు కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగా ఈ భేటీ జరిగింది.

## వైద్యులు..అభినందనీయులు

### -నంద్యాల ఎమ్పీ డాక్టర్ బైరెడ్డి శబరి



(మన గళం,కర్నూలు రూరల్) : క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా సైకిల్ యాత్ర చేపట్టిన వైద్యులు అభినందనీయులని నంద్యాల ఎమ్పీ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం ఆ యాత్ర చేపట్టిన వైద్యులకు కర్నూలు టోల్ ప్లాజా వద్ద ఎమ్పీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఆ వైద్యులు 3 వేల కిలోమీ టర్ల మేర యాత్రను చేశారని,ప్రజల్లో అవేర్నెస్ పెంచేందుకు ఈ యాత్ర ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఈ రోజుల్లో బి.పి,షుగర్ లాంటి సమస్యలు ఎంత సాధారణమో కర్నూలు,నంద్యాల జిల్లాల్లో క్యాన్సర్ వ్యాధి సైతం అంతే ఎక్కువగా ఉందన్నారు. ప్రజలు ఆరోగ్యంపై అవగాహనను పెంపొందించుకుని, ప్రతి ఏటా వైద్య పరీక్షలు చేయించుకుని, తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. అనంతరం ఆ యాత్ర చేపట్టిన వైద్యులను అభినందించి, వారిని సాగనంపారు. వైద్యులకు ఎమ్పీతో పాటు ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర శాలువాలు కప్పి,వారిని అభినందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు బి.వి.సుబ్బారెడ్డి,వేముల శ్రీధర్,కార్పోరేటర్ సాంబ, ఏపిఎస్పీ డిఎస్పీ మహబూబ్ భాష,తదితరులు పాల్గొన్నారు.

## భారత్ -బ్రిటన్ ఆర్థిక భాగస్వామ్యానికి కొత్త దారులు



- యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు

మన గళం, న్యూఢిల్లీ : ఇండియా -యునైటెడ్ కింగ్‌డమ్‌ల మధ్య కుదరబోతున్న ఒప్పందం రెండు దేశాల ఆర్థిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే, ముఖ్యంగా యువతకు ఐటీ, తయారీ, ఫైనాన్స్, హెల్త్‌కేర్, స్టార్టప్

2 లో..

## డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు ఘన సన్మానం

(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : ఏ.పీ.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు ఘన సన్మానం జరిగింది. గురువారం నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉన్న హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ లో ఉన్న తన ఛాంబర్లో ఈ కార్యక్రమం జరిగింది. ప్రముఖ న్యాయవాదులు,కర్నూలు బార్ అసోసియేషన్ సభ్యులు సుబ్బయ్య, రావి చంద్రశేఖర్, రామాంజులు యాదవ్, శ్యాంసన్, సాతర్ల రాజేష్, సురేష్ మహరాజ్, రాజేంద్ర, మహేష్, రాజు, రమణ, రాజేష్, ప్రభాకర్, క్రిష్ణమూర్తి, లోకేష్, కోటి యాదవ్ తదితరులు డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. శాలువాలు కప్పి పూలమాలతో సత్కరించారు. నగరూరు రాఘవేంద్ర ఇలాంటి పదవులు మరెన్నో అలంకరించి, ఆ పదవులకే వన్నె తేవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ ఇన్ ఛార్జ్ వేముల శివశెట్టి, సివిల్ ఇంజనీర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## యువ సారథి



8 లో..

- ఉజ్వల భవితకు వారధి
- పార్టీ బలోపేతమే తన లక్ష్యం, పార్టీ పటిష్టతే తన ధ్యేయం
- అధిష్టానం ఆదేశాలను త్రికరణశుద్ధిగ ఆచరించేందుకే అహర్నిశలు ప్రాధాన్యమిచ్చే అలుపెరుగని పోరాట యోధుడు తెగువే తన బలం నమ్మి వంచించబడడం తన బలహీనత

## జైషే మహమ్మద్ సరికొత్త ఎత్తుగడ!



- జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ సరికొత్త నియామక వ్యూహం
- విద్యావంతులైన ముస్లిం మహిళలే ప్రధాన లక్ష్యం

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ తన కార్యకలాపాలను విస్తరించేందుకు సరికొత్త, ప్రమాదకరమైన కుట్రకు తెరలేపింది. ఇప్పటివరకు యువకులనే లక్ష్యంగా చేసుకున్న ఈ సంస్థ.. తాజాగా విద్యావంతులైన ముస్లిం మహిళలను ఉగ్రవాదం వైపు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోందని భారత నిఘా వర్గాలు సంచలన విషయాలు వెల్లడించాయి. మతపరమైన ప్రసంగాలు, భావోద్వే గపూరిత సందేశాలతో వారిని బ్రెయిన్‌వాష్

2 లో..

## నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ ప్రారంభం



వ్యయంతో 2,866 ఎకరాల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ ఎయిర్‌పోర్ట్ కమలం ఆకారంలో ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంది. భారత నిర్మాణ సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసే విధంగా ఆధునిక సాంకేతికతతో నిర్మించబడిన ఈ విమానాశ్రయం, దేశ ఆవిష్కరణ శక్తికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని పేర్కొన్నారు. నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ ప్రారంభం ద్వారా ముంబై మెట్రోపాలిటన్ ప్రాంత కనెక్టివిటీ మరింత బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ముంబై, థానే, నవి ముంబై, రాయగడ్ ప్రాంతాలు వేగవంతమైన రవాణా సదుపాయాలు పొందనున్నాయని, పర్యాటక రంగానికి భారీ ఉత్సాహం లభించనుందని ఆయన అన్నారు. అంతర్జాతీయ పెట్టుబడులు, వాణిజ్య అవకాశాలు విస్తరించనున్నాయని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్ట్ చుట్టుపక్కల ప్రాంతాల్లో స్మార్ట్ సిటీ ప్రణాళికలు ఇప్పటికే రూపుదిద్దుకుంటున్నాయి. ఐటీ, పరిశ్రమ, గృహవసతి రంగాల్లో భారీ అభివృద్ధి జరుగనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఆధునిక మెట్రో లైన్లు, బిజినెస్ జోన్లు, కార్పొరేట్ హబ్‌లు నిర్మాణ దశలోకి అడుగుపెడుతున్నాయని సమాచారం. ఈ ఎయిర్‌పోర్ట్ కేవలం రవాణా మౌలిక సదుపాయం మాత్రమే కాకుండా "న్యూ ఇండియా %-% మోడ్రన్ ఇండియా" దిశగా ముందడుగు వేస్తున్నదని ప్రధాని మోదీ హైలైట్ చేశారు. స్వదేశీ సాంకేతికతతో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్ భారత్ ప్రపంచ స్థాయి మౌలిక వసతుల నిర్మాణంలో ముందంజలో ఉన్నదనే విషయాన్ని మరోసారి రుజువు చేస్తుందని ఆయన చెప్పారు. రెండో, మూడో దశలు పూర్తవగానే ఇది పశ్చిమ భారతదేశంలో అతిపెద్ద ఎయిర్ హబ్‌గా మారబోతోందని అధికారులు తెలిపారు. రోజుకు లక్షలాది ప్రయాణికులను సేవలందించే సామర్థ్యంతో దీనిని అభివృద్ధి చేస్తున్నారని వెల్లడించారు. సమగ్రంగా చూస్తే, నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం ఒక రవాణా కేంద్రం కాదు, భారత స్వప్నాలకు ఓ రన్‌వే, ముంబై ప్రగతికి ఓ ఇంజిన్, ఆర్థిక అభివృద్ధికి ఓ గేట్‌వేగా నిలుస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

## జైషే మహమ్మద్ సరికొత్త ఎత్తుగడ!

చేసి తమ నెట్‌వర్క్‌లో చేర్చుకోవడానికి పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు గుర్తించాయి. జైషే మహమ్మద్‌కు అనుబంధంగా పనిచేసే 'జమాతుల్-ముమినాత్' అనే సంస్థ ఈ నియామకాల్లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ సంస్థ 2004 నుంచే చురుకుగా ఉన్నప్పటికీ, ఇటీవల తన కార్యకలాపాలను ముమ్మరం చేసింది. ముఖ్యంగా జమ్మూ కశ్మీర్, ఉత్తరప్రదేశ్, దక్షిణ భారతదేశంలోని పట్టణ ప్రాంతాల్లో నివసించే చదువుకున్న మహిళలను లక్ష్యంగా చేసుకుంది. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలతో పాటు మదర్సాల నెట్‌వర్క్‌ను ఉపయోగించుకుని చిన్న చిన్న గ్రూపులుగా ఏర్పడి ప్రచారం నిర్వహిస్తోంది. ఉర్దూ భాషలో ముద్రించిన ప్రచార సామగ్రిలో మక్కా, మదీనా చిత్రాలు, ఖురాన్‌లోని శ్లోకాలను వాడుతూ మహిళలను ఆకర్షిస్తున్నారు. "ఈ వ్యవస్థ అల్లాహ్ ఇచ్చింది", "ఈ వెలుగు ప్రపంచమంతా వ్యాపిస్తుంది" వంటి భావోద్వేగ నినాదాలతో వారిని ప్రలోభాలకు గురిచేస్తున్నారని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. హిజాబ్ ధరించడం, ప్రార్థనలు చేయడం ద్వారానే మతానికి సేవ చేసినట్లు అవుతుందని నమ్మించి, వారిని ఉగ్ర కార్యకలాపాల వైపు మళ్లిస్తున్నట్లు తేలింది. గతంలో భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ ఆక్రమిత కశ్మీర్, పంజాబ్ ప్రావిన్సులలో జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్‌లకు చెందిన తొమ్మిది ప్రధాన ఉగ్రవాద శిబిరాలను మన బలగాలు ధ్వంసం చేశాయి. ఈ దాడుల తర్వాత ఉగ్ర సంస్థలు తమ వ్యూహాన్ని మార్చుకున్నాయి. భవిష్యత్తులో భారత్ నుంచి ఇలాంటి దాడులను ఊహించి, తమ స్థావరాలను పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లోని కఠినమైన, దుర్భేద్యమైన ప్రాంతాలకు రహస్యంగా తరలిస్తున్నాయని నిఘా వర్గాలు గుర్తించాయి.

## గొలపూడిలో వృద్ధురాలి హత్య కేసు చేధన

### - సీసీటీవీ ఆధారంగా ఇద్దరు నిందితులు అరెస్ట్

మన గళం, అమరావతి : నందమూరి తారక రామారావు జిల్లాలోని గొలపూడి ప్రాంతంలో 70 ఏళ్ల పోతురి విజయలక్ష్మి దారుణ హత్య కేసు సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు చేపట్టిన భవనిపురం పోలీసులు, సీసీటీవీ ఫుటేజ్ సహా పలు సాంకేతిక ఆధారాలను విశ్లేషించి, కేసులో కీలక మలుపు తిప్పారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేస్తూ, వారి వద్ద నుంచి కొన్ని సాక్ష్యాధారాలు, బంగారు నగలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పోలీసుల వివరాల ప్రకారం, వృద్ధురాలిపై హత్య, దోపిడీ ఉద్దేశ్యంతో ప్లాన్ చేసినట్లు అనుమానిస్తున్నారు. స్థానిక సీసీటీవీ కెమెరాల్లో గుర్తించిన అనుమానాస్పద కదలికలను గుర్తించి, ఆ ఆధారంగా నిందితులను పోలీసులు ఒడిలోకి తీసుకున్నారు. హత్య జరిగిన రోజున, వృద్ధురాలి ఇంటి చుట్టూ తిరుగుతున్న ఇద్దరి కదలికలు, విచారణ సమయంలో పరుగులు పెట్టిన విధానం, పోలీసుల దృష్టిని ఆకర్షించాయి. తదుపరి దర్యాప్తులో నిందితులు గొలపూడి పరిసర ప్రాంతాల వారేనని, హత్య అనంతరం వెంటనే నగలు అమ్మేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. "మనసున్న వృద్ధురాలిని కిరాతకంగా హత్య చేయడం సమాజాన్ని కలచివేసింది. ఇటువంటి నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం" అని పోలీసులు కఠిన హెచ్చరిక జారీ చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రాంతంలో మరింత పటిష్ట భద్రతా ఏర్పాట్లు, రాత్రిపూట పహారా దళాల నియామకంపై డిమాండ్ చేశారు. ఈ సంఘటనతో వృద్ధులు, ఒంటరిగా జీవించే కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. గొలపూడి ఘటన మళ్లీ ఒకసారి స్పష్టం చేసింది

## భారత్ -బ్రిటన్ ఆర్థిక భాగస్వామ్యానికి కొత్త దారులు



ఎకోసిస్టమ్‌లలో భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది. అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలకు కొత్త మార్కెట్లు లభించడంతో పాటు, ఎగుమతి-దిగుమతి రంగాల్లో వృద్ధి వేగం మరింత పెరగనుంది. ఈ నేపథ్యంలో ప్రధాని స్టార్మర్‌తో జరిగిన అత్యంత కీలకమైన ద్వైపాక్షిక చర్చల్లో, భారత్-యూకే వాణిజ్య సంబంధాలను మరింత విస్తరించేందుకు పలు అంశాలు ప్రస్తావించబడ్డాయి. భవిష్యత్ ఆర్థిక వ్యూహాలు, పెట్టుబడుల పెంపు, కొత్త రంగాల్లో సంయుక్త సహకారం వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగిన చర్చలు జరిగాయి. ఇరుదేశాల మధ్య ఇప్పటికే ఉన్న వ్యాపార బంధాలు మరింతగా బలోపేతం కావడానికి ఈ సమావేశం ముఖ్యపాత్ర పోషించనుంది.

**పరిశ్రమలకు లాభాలు - వినియోగదారులకు ప్రయోజనం**

ఈ ఒప్పందం ద్వారా అదనపు సుంకాలు తగ్గడం, దిగుమతులపై ఆంక్షలు సడలించడం, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు యూకే మార్కెట్లో కొత్త అవకాశాలు లభించడం ఆశించబడుతోంది. దీని వలన:

భారత తయారీ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో పోటీ శక్తి పెరుగుతుంది

బ్రిటన్ కంపెనీలు భారత పెట్టుబడుల రంగంలో మరింత చురుకుగా అడుగుపెడతాయి

వినియోగదారులకు తక్కువ ధరలకు అత్యుత్తమ నాణ్యత గల ఉత్పత్తులు, సేవలు అందుబాటులోకి వస్తాయి

**- యువత కోసం ప్రత్యేక కార్యక్రమాలు**

ముఖ్యంగా, రెండు దేశాల మధ్య సాంకేతిక శిక్షణ, నైపుణ్య పెంపు, స్టార్టప్ మార్పిడి కార్యక్రమాలు చేపట్టాలని చర్చల సమయంలో నిర్ణయించబడ్డది. దీని ద్వారా భారత యువకులు యూకేలో స్క డెవలప్మెంట్ ప్రోగ్రాంలు, ఇండస్ట్రీ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకునే అవకాశాలు అందుకోనున్నారు. అలాగే, భారత స్టార్టప్‌లకు లండన్ ఫైనాన్షియల్ హబ్ ద్వారా నేరుగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. జి-20 సమావేశాల నాటి నుండి భారత్ ప్రపంచ వాణిజ్య వ్యవస్థలో కీలక కేంద్రంగా ఎదుగుతోంది. ఈ నేపథ్యంతో, యూకేతో కుదిరే ఈ ఒప్పందం ద్వారా "మేక్ ఇన్ ఇండియా" మరియు "వికసిత భారత్ 2047" లక్ష్యాలకు బలం చేకూర్చే అభివృద్ధి దిశలు ఖరారవుతాయనే అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. నిపుణుల అంచనాల ప్రకారం, అమల్లోకి వస్తే రెండు దేశాల వాణిజ్య పరిమాణం వచ్చే ఐదేళ్లలో ద్విగుణీకృతం అయ్యే అవకాశం ఉంది.


## వ్యవసాయ పునరుజ్జీవనానికి శ్రీకారం

- రైతును గౌరవించే దిశగా సీఎం చంద్రబాబు సమీక్ష"
- ఖరీఫ్, రబీ ప్రణాళికలపై జిల్లావారీ కార్యాచరణ సిద్ధం
- పీఎం ధన్ ధాన్య కృషి యోజన ద్వారా నేరుగా రైతు ఖాతాల్లో లాభం
- ధాన్యం కొనుగోళ్లలో మధ్యవర్తుల జోక్యానికి తెరదించాలని సీఎం ఆదేశం
- వ్యవసాయ పెంపు కోసం అనుబంధ రంగాల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక
- పంట పండించడం రైతు బాధ్యత
- విక్రయం ప్రభుత్వ బాధ్యత" అనే స్పష్టమైన సంకేతం

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని మళ్లీ గౌరవస్థానంలో నిలబెట్టే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు సచివాలయంలో వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ శాఖలపై విశదమైన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పంట వ్యవస్థలో నిలకడ రాలేదనే వాస్తవాన్ని గుర్తుచేసుకుంటూ, రైతు పంట పండించడం వరకే బాధ్యత తీసుకునే కాలం ముగిసిందని, ఇక నుంచి పంట అమ్మకం మరియు రైతు చేతికి న్యాయమైన ధర అందే వరకు ప్రభుత్వ బాధ్యత కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని కేవలం సబ్సిడీలు ఇచ్చే రంగంగా కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే కేంద్ర బిందువుగా గుర్తించాల్సిన సమయం వచ్చిందని సమావేశంలో కీలక వ్యాఖ్యలు వినిపించాయి.

ఖరీఫ్ సాగు ప్రగతిపై వివరాలు సమీక్షించగా, ఎరువులు, విత్తనాలు, సాగునీటి అందుబాటులో ఎక్కడా అంతరాయం రాకూడదని సీఎం స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పంట పొలంలో మొలకెత్తిన గింజ రైతు గుండెల్లో ఆశగా మొలకెత్తి, కోత సమయంలో ఆ గింజ మార్కెట్ గేటు ముందు తక్కువ ధరకు తూలిపోవడం వంటి పరిస్థితులు మళ్లీ రాకూడదని ఆయన స్పష్టం చేశారు. గతంలో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద కిలోల కొద్దీ పంటలతో కూర్చుని, తమ గింజ విలువ మీద చర్చించే స్థితి నుంచి బయటపడే దిశగా ప్రభుత్వ యంత్రాంగం కదలాలని ఆదేశించారు. రైతు ఇంటి నుండి కొనుగోలు కేంద్రం దూరంగా కాకుండా, కొనుగోలు వ్యవస్థ రైతు గడపకు చేరేలా వ్యవస్థలు రూపొందించాలనే స్పష్టమైన సంకేతాన్ని ఈ సమీక్ష సమావేశం ఇచ్చినట్లు అధికారులు చేశారు. ఈ నెల 11న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనను రాష్ట్ర రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే విధంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ పథకం కేవలం ప్రారంభోత్సవ వేడుకలకే పరిమితం కాకుండా, రైతు ఖాతాలో నేరుగా లాభం చేరేలా డిజిటల్ లింకులు, బ్యాంక్ సమన్వయం మరియు మార్కెట్ పారదర్శకత కలిసివచ్చే విధంగా మానిటరింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సమావేశంలో సూచనలు వెలువడ్డాయి. రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు ప్రక్రియలో నమోదు కావాలి, ఒక్క కిలో కూడా మధ్యవర్తుల ఆధీనంలోకి వెళ్లకుండా ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థ పూర్తిస్థాయిలో చురుకుగా ఉండాలని స్పష్టమైన సూచనలు జారీ అయ్యాయి.

వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ, మత్స్యకార రంగం, తేనెపట్టెల పెంపకం, ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ప్రోత్సాహంపై కూడా సమావేశంలో చర్చ సాగింది. రాష్ట్ర వ్యవసాయ విలువను పెంచే మార్గం ఒకే పంటపై ఆధారపడకుండా, అనుబంధ రంగాలతో కలిసి గ్రామీణ ఆదాయం బలపడేలా చేయడమేనని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. గ్రామ రైతు బజార్లు, స్థానిక కొనుగోలు కేంద్రాలు బలోపేతం కాకపోతే చిన్న రైతులు మార్కెట్ గడప దాటి నగర మార్కెట్లకు వెళ్లలేరని, అందువల్ల జిల్లా కేంద్రాలనే కాకుండా మండల స్థాయిలోనూ చురుకైన కొనుగోలు యంత్రాంగం ఉండాలని ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది.



సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో రైతుల వాస్తవ పరిస్థితులపై అధికారులకు బలమైన అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో పలు ప్రాంతాల రైతుల అభిప్రాయాలను కూడా ప్రస్తావించినట్లు సమాచారం. బ్యాంకు నుండి రుణం ఆలస్యమైతే రైతు విత్తనం కాదు అప్పు పెరుగుతుందని, పంట కొనుగోలు కేంద్రాల్లో ప్రకటనలు కాక, కార్యాచరణ పటిష్ఠంగా ఉండాలని ఆ అభిప్రాయాలు సూచించాయి. రైతు చనిపోతే గణాంకాలలో పేరు కనిపిస్తుంది, కానీ బతికి పంట అమ్మేందుకు వచ్చినప్పుడు వ్యవస్థ అతన్ని గుర్తించకపోతే ఆ పరిపాలనకు అర్థం ఉండదనే భావజాలం సమావేశంలో ప్రతిధ్వనించింది. రాష్ట్రాన్ని వ్యవసాయ పునరుజ్జీవన దిశగా మలచాలనే సంకల్పంతో వ్యవసాయ రంగ విలువని మళ్లీ ముందుకు తీసుకురావాలనే పథకరచన ప్రారంభమైంది. వ్యవసాయాన్ని గౌరవించే దృష్టికోణం ప్రభుత్వం నుండి అధికారులకు, అధికారుల నుండి గ్రామస్థాయికి చేరితేనే రైతు జీవితం మారుతుందని ఈ సమీక్ష ద్వారా వెలువడిన సందేశం స్పష్టంగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు అన్నం పండించిన చేయి ఎప్పుడూ నిలువునా గౌరవించబడాలని, రైతు కోసం తీసుకునే ప్రతి నిర్ణయం కేవలం పథకాల పత్రికల్లో కాకుండా, పంట పొలాల్లో ఫలితంగా కనిపించాలనే సంకల్పం ఈ సమావేశం ద్వారా బయటపడింది.

## షగిరిరావు కుటుంబ బాధ్యత నాదే: మంత్రి లోకేశ్

మన గళం, అమరావతి : టీడీపీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని, మనమంతా ఒకే కుటుంబమని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఎన్నికల సమయంలో వైసీపీ నేతల దాడికి గురై, ఇటీవల గుండెపోటుతో మరణించిన పల్నాడు జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త నంబూరి శేషగిరిరావు కుటుంబానికి ఆయన పూర్తి భరోసా ఇచ్చారు. ఆ కుటుంబ బాధ్యతను తాను వ్యక్తిగతంగా తీసుకుంటున్నట్లు ప్రకటించారు. గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో శేషగిరిరావు భార్య కృష్ణవేణి, వారి కుమారుడు, కుమార్తెతో లోకేశ్ మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. తామంతా అండగా ఉంటామని, అధైర్యపడవద్దని సూచించారు.

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో అప్పటి వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో పోలింగ్ ఏజెంట్‌గా ఉన్న శేషగిరిరావు ఆయనను వీరోచితంగా అడ్డుకున్నారు. ఈ క్రమంలో వైసీపీ కార్యకర్తల దాడిలో ఆయన గాయపడ్డారు. కాగా, రెండు నెలల క్రితం ఆయన గుండెపోటుతో కన్నుమూశారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన శేషగిరిరావు పోరాటం మా అందరికీ స్ఫూర్తిదాయకం. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటాం. శేషగిరిరావు కుటుంబానికి ధైర్యం చెప్పడమే కాదు, వారి బాధ్యతను నేను వ్యక్తిగతంగా తీసుకుంటున్నాను" అని ఆయన స్పష్టం చేశారు.



మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

## 11న జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలు

మనగళం, కర్నూలు సిటీ : జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలను ఈ నెల 11వ తేదీ నిర్వహిస్తున్నట్టు జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం కార్యదర్శి అబుబాకర్, సీఈఓ పీ సునీల్ కుమార్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆర్ ఎస్ ఎఫ్ ఐ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకున్న కర్నూలు, నంద్యాల జిల్లాలోని ఆసక్తిగల స్కేటింగ్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలు స్థానిక బి క్యాంపు సమీపంలోని ఖానా ఖజానా రోడ్డు లో రేసులు ను, మాంటి ఇంటర్నేషనల్ స్కూల్ లో రింకు రేసులను నిర్వహిస్తున్నట్ల వారు వివరించారు. స్కేటింగ్ క్రీడాకారులు క్వాడ్ మరియు ఇన్ లైన్ క్రీడాంశంలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ఖానా ఖజానా రోడ్డులో శనివారం ఉదయం 8 గంటలకు రోడ్ రేసు లతో ప్రారంభమవుతాయని, ఈ పోటీలు ఆరు సంవత్సరాల చిన్నారుల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. సబ్ జూనియర్, సీనియర్ మెన్ అండ్ ఉమెన్ విభాగంలో పోటీ ఉంటుందని తెలిపారు. జిల్లాస్థాయి పోటీలలో ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 1తేదీ నుంచి ఐదు వరకు కాకినాడలోని రాజాస్ ట్యాంక్ వైఎస్ఆర్ స్కేటింగ్ రింకులో జరగబోయే 37వ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలలో పాల్గొంటారని వారు వివరించారు.

## ప్రజా సమస్యలు పట్టించుకోని పాలకులు



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రజా సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదని సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎండీ షరీఫ్, షేక్ క్షావలి, రాజేంద్ర బాబు విమర్శించారు. ఇంటింటికీ సీపీఎం... ప్రజల వద్దకు సీపీఎం కార్యక్రమంలో భాగంగా గురువారం కర్నూలు నగర పరిధిలోని మూడవ వార్డులో నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు వివిధ సమస్యలు సీపీఎం నాయకుల దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా కటిక వీధి 1, 2 వీధుల్లో ప్రజలకు సరిపడ తాగునీరు రావడంలేదని స్థానికులు వాపోయారు. సామూహిక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాలని, అదేవిధంగా ఇంటి స్థలాలు ఇవ్వాలని ఈ సందర్భంగా సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుంటే కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం స్థానిక నాయకులు గౌస్ బాషా, షాషావలి, ఎలీషా, షఫీ, మదిలేటి, వెంకటేశ్వర్లు, నూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ బహిరంగ సభకు తరలిరావాలి





– ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాసులు

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 16వ తేదీన నంద్యాల రోడ్డులోని రాగమయూరి గ్రౌండ్స్ వద్ద నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించి తీసుకోవలసిన ఏర్పాట్లపై, మెప్మా ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ బహిరంగ సభకు మెప్మా గ్రూప్ మహిళలను విస్తృతంగా సమీకరించాలని ఆర్పీలను ఆదేశించారు. ప్రతి సమాఖ్య నుండి కనీసం 150 మంది సభ్యులను సమీకరించాలని సూచించారు. ఇందుకోసం ప్రతి సమాఖ్యకు 3 బస్సులు కేటాయిస్తామని, ప్రతి బస్సులో ఒక ఆర్పి, ఒక జీఎస్డబ్ల్యూ ఉండేలా చర్యలు తీసుకోవాన్నారు. అవసరమైన ఆహారం, తాగునీరు తదితర అన్ని సౌకర్యాలు సమకూర్చాలన్నారు. అలాగే ప్రతి ఆర్పి తమ పరిధిలోని గ్రూపులలో రోజుకు 10 గ్రూపుల చొప్పున సమావేశాలు ఏర్పాటు చేసి, కార్యక్రమ వివరాలు తెలియజేసి, సభకు అందరూ హాజరయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎక్స్పర్ట్ మురళి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి, టీఎంసీలు సుధాకర్, భారతి, సీఓలు, ఆర్పీలు పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలు



మనగళం, కర్నూలు సిటీ : విశాఖపట్నంలో డిసెంబర్ నెల 31, జనవరి 1, 2, 3, 4 తేదీలలో జరుగనున్న సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ఈ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. గురువారం కల్లూరు సూర్యనారాయణ భవన్లో షరీన్ నగర్ మట్టిపని మేస్త్రి కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కె దాసు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు కే సుధాకరప్ప, నగర సహాయ కార్యదర్శి జి ఏసు మాట్లాడుతూ కార్మికులు తమ శ్రమను ధారపోసి దేశం అభివృద్ధి కోసం కష్టపడుతుంటే ప్రస్తుత ప్రభుత్వాలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి 44 కార్మికుల చట్టాలను అధికారంలో ఉన్న బిజెపి దానికి వంత పాడుతున్న తెలుగుదేశం పార్టీ కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్లు తీసుకుని వచ్చి కార్మికులకు అన్యాయం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం మరింత ముందడుగు వేసి రాష్ట్ర అసెంబ్లీలో ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ తీర్మానం చేసిందంటేనే కార్మికుల పట్ల పాలకులకు ఎలాంటి చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందని విమర్శించారు. ఆదాని అంబానీ లాంటి బడా పారిశ్రామికవేత్తలకు మేలు చేయడానికి ఈ చట్టాలు చేస్తున్నారని ఆరోపించారు. వారు తెలిపారు 1995లో భవన నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ చట్టం తీసుకొని వస్తే నేటి ప్రభుత్వాలు ఆ చట్టాన్ని తుంగలో తొక్కడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. అధికారంలో వచ్చే ముందు కూటమి పెద్దలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని విస్మరించారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు రామాంజనేయులు, జీ వెంకటేశ్వర్లు, వి కిషోర్, టి శ్రీనివాసులు, మరియమ్మ, శాంతమ్మ లక్ష్మీదేవి, రమాదేవి, సరోజమ్మ, శేషమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ




మనగళం, కర్నూలు సిటీ : మంత్రాలయం నియోజకవర్గంలో నాల్గవసారి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. 40 మంది లబ్ధిదారులకు రూ. 13,76,872 సీఎం సహాయనిధి చెక్కులను మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి, బీజేపీ ఇంచార్జ్ ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతిస్తూ పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో మంత్రాలయం మండల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, టి.బి ఎల్.ఎల్.సి కర్నూల్ చైర్మన్ టిప్పు సుల్తాన్, కౌతాళం సింగిల్, మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి, విండో చైర్మన్ వెంకటాపతి రాజు, అడివప్ప గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, మంత్రాలయం మాజీ జెడ్పిటిసి ఆర్ లక్ష్మయ్య, మంత్రాలయం ఐటీడీపి అధ్యక్షులు బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు ప్రజలకు ఎంతో మేలు







– ఆసుపత్రి ఇంచార్జి ఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ

మనగళం, కర్నూలు సిటీ : జీఎస్టీ తగ్గింపు ప్రజలకు ఎంతో మేలు జరుగుతందని ఆసుపత్రి ఇంచార్జి ఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ తెలిపారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్లో "సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్"పై అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు తక్కువ జీఎస్టీతో అందుబాటులో ఉన్న మందులు, వైద్య పరికరాలు, ఆరోగ్య సేవలపై సిబ్బంది అవగాహన కల్పించారు. సదస్సుకు ముఖ్యఅతిథులుగా ఆసుపత్రి ఇంచార్జి ఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఆసుపత్రి ఇంచార్జి సిఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్య రంగంలో ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు, తక్కువ జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది అని తెలిపారు. అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం మందులు, వైద్య పరికరాలపై తగ్గిన జీఎస్టీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. మందులు, వైద్య పరికరాలపై తగ్గనున్న జీఎస్టీ వివరాలను విశదీకరించారు. జీఎస్టీని తగ్గించడం వలన రోగుల వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.పద్మజ, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివ బాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, మెడికల్ స్టోర్ ఆఫీసర్, డా.శారద, నర్సింగ్ సూపరిండెంట్, సావిత్రిబాయి, ఆసుపత్రి సిబ్బంది మరియు నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ వాలెంటీర్లకు శిక్షణ తరగతులు




మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.కబర్థి, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలెంటీర్లకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. పారా లీగల్ వాలెంటీర్లకు బాల్య వివాహాల నిరోధక చట్టం, వరకట్నం నిరోధక చట్టం, కార్మిక సంక్షేమ చట్టం, వినియోగదారుల రక్షణ చట్టం, రెవెన్యూ చట్టం, పిల్లల సంరక్షణ చట్టం, మున్నగు చట్టాల గురించి అవగాహన కల్పించారు. లోక్ అధాలత్ లో తగాదా లకు తక్షణ పరిష్కారం లభిస్తుందని, ఈ తీర్పుల పై అప్పీల్కు వీలులేదన్నారు. కోర్టు ఫీజును తిరిగి ఇప్పించడం జరుగుతుందని, లీగల్ సర్వీసెస్ సేవలను గురించి పౌరులందరికీ ప్యారా లీగల్ వాలంటీర్లు అవగాహన కల్పించాలని సూచించారు.

## దేశ ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుతున్నారు




– ఏఐసిసి సెక్రెటరీ, ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ గణేష్ కుమార్ యాదవ్

మనగళం, కర్నూలు సిటీ : దేశ ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పాలన కోరుచున్నారని ఏఐసిసి కార్యదర్శి ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి గణేష్ కుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు. గురువారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన గణేష్ కుమార్ యాదవ్ మాట్లాడారు. దేశంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతుందని, 11 సంవత్సరముల బీజేపీ పాలనలో దేశ ప్రజలు జీఎస్టీ పేరుతో పన్నుల భారంతో విసిగిపోయారని విమర్శించారు. ప్రధాని మోదీ బీహార్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు జీఎస్టీ తగ్గించామని తాయిలాలు వేస్తున్నారని, ఇలాంటి వారిని ప్రజలు నమ్మరన్నారు. జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశ ప్రజల కష్టాలు తెలుసుకున్నారని, బిజెపి చేస్తున్న దొంగ ఓట్ల కుట్రలను బయటపెట్టారని గుర్తు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మస్తాన్ వలి మాట్లాడుతూ బిజెపి ఓట్ల దొంగతనం బయటకు తీసిన నాయకులు రాహుల్ గాంధీకి మద్దతుగా ఓట్ల దొంగ గద్దె దిగు అను నినాదంతో సంతకాల సేకరణ చేపట్టాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరలో ఉన్నాయని, కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముందుగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన గణేష్ కుమార్ యాదవ్, మస్తాన్ వలిని జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాషా ఆధ్వర్యంలో స్థానిక పెద్ద మార్కెట్ ప్రాంతంలో రాహుల్ గాంధీకి మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో నంద్యాల డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి మెంబర్ కర్నూలు జిల్లా ఇన్చార్జి జే లక్ష్మీనరసింహ యాదవ్, మాజీమంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఎం నాగ మధు యాదవ్, మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు యం ఖాసిం వలి, బి క్రాంతి నాయుడు, రమేష్ యాదవ్, అనంత రత్నం మాదిగ, ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ దేవిశెట్టి ప్రకాష్, మైనార్టీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ నూర్, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి భాష, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ వై మారుతీ రావు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ యాదవ్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

- రాలయసీమ అభివృద్ధి కూటమితోనే సాధ్యం
- గత వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదు
- అభివృద్ధిపై చర్చకు సిద్ధం
- ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



మనగళం, కర్నూలు సిటీ : ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 16వ తేదీన ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారని, ఐకమత్యంగా విజయవంతం చేద్దామని ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పిలుపునిచ్చారు. కర్నూలులోని ఎస్వీఆర్ హొటల్ లో గురువారం కోడుమూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ప్రధాని మోడీ పర్యటనపై సమావేశం నిర్వహించారు. టీడీపీ నేత, కేడీసీపీ చైర్మన్ ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి, టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, తెదేపా జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, మాజీ ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ తదితర నాయకులతో బీద రవిచంద్ర పీఎం పర్యటనపై చర్చించారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయకత్వంలో కూటమి సర్కార్ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. దివంగత ముఖ్యంత్రి నందమూరి తారకరామారావు రాయసీమ అభివృద్ధికి నాంధి పలికితే సీఎం నారాచంద్రబాబు నాయుడు కొనసాగించారని గుర్తు చేశారు. తాగు, సాగు నీటి సమస్యల పరిష్కారానికి పకడ్బందీగా చర్యలు తీసుకున్నారన్నారు. గత నలభైఏళ్ల లో కాంగ్రెస్, వైసీపీ సీమ అభివ%-%ద్ధికి చేసిందేమీ లేదని, కేవలం తమది సీమ అని చెప్పుకోవడం తప్పా అని ఎద్దేవా చేశారు. సీమ అభివ%-%ద్ధిపై వైసీపీ ఏమి చేసింది...టీడీపీ ఏమి చేసిందనే విషయంపై బహిరంగ చర్యకు సిద్ధమని సవాల్ విసిరారు. టీడీపీ నేత, కేడీసీపీ చైర్మన్ ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పరిస్థితులు ఎలా ఉన్నా తానెప్పుడు కోడుమూరు నియోజవకర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. గతంలో అధికార పార్టీ దౌర్జన్యానికి ఎదురొడ్డి జెడ్పీటీసీ, ఎంపీటీసీ ల గెలుపునకు పాటుపడ్డానని, ఈ విషయం అందరికీ తెలుసన్నారు. సీఎం చంద్రబాబను ఎమ్మెల్య దస్తగిరి, తాను కలిశామని, కోడుమూరు పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఇచ్చిన హామీ మేరకు రూ. 32 కోట్లు మంజూరు చేయాలని విన్నవించగా వెంటనే స్పందించారని గుర్తు చేశారు. గిట్టన వ్యక్తుల కుట్రలు మనకు అవసరం లేదని, పీఎం మోడీ పర్యటనను విజయవంతం చేసేందుక ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రయాణ, ఇతర సౌకర్యాల గురించి ఏమి ఆలోచించవద్దని, అన్ని సమకూర్చుతామన్నారు.

# ఘనంగా కాన్సీరాం వర్ధంతి

మనగళం, కర్నూలు సిటీ : బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు నవభారత రాజకీయ సైంటిస్టు మాన్యశ్రీ కాన్సీరాం 19వ వర్ధంతి సభను స్థానిక అంబేద్కర్ భవన్ నందు బీఎస్పీ సీనియర్ నాయకులు మోజెస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగాబీఎస్పీ సీనియర్ నాయకులు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి పోగు డేవిడ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు , బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేష పని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి, దళిత సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్ , బామ్ సేఫ్ మాజీ జిల్లా నాయకులు అమల్నాథ్, బీఎస్పీ సీనియర్ నాయకులు రామసేసయ్య, సీనియర్ దళిత నాయకులుపల్లె నాగరాజు, సీనియర్ నాయకులు విజయకుమార్, సీనియర్ నాయకులు ఆలూరు నియోజకవర్గం తిప్పన హాజరయ్యారు. ముందుగా బహుజన పితామహులు మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాన్యశ్రీ కాన్సిరాం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బహుజన వర్గాలకు పురుషులతో సమానమైన మహిళలకు విద్యను అందించడమే కాకుండా వారికి సమాన హక్కుల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే,సాహెూ మహారాజు యొక్క ఆశయాలను, పెరియార్ రామస్వామి ఆశయాలను నారాయణ గురు ఆశయాలను అందిపుచ్చుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం లో పొందుపరిచారన్నారు. బహుజనలకు రాజ్యాధికారం అందిపుచ్చుకునే విధంగా అందరికీ సమానమైన ఓటు హక్కును కల్పించి పోరాడిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను పునికి పుచ్చుకొని బహుజనులకు రాజ్యాధికారం ను సాధించే ఏకైక లక్ష్యంతో మాన్య శ్రీ కాన్సిరాం 1984 ఏప్రిల్ 14న బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని కొనియాడారు. పార్టీ స్థాపించి అనధి కాలంలోనే 1993లో భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు అంటరాని కులానికి సంబంధించిన దళిత మహిళ కుమారి మాయావతిని ముఖ్యమంత్రిని చేసి బహుజనులకు రాజ్యాధికారం రుచి చూపించిన ఏకైక రాజకీయ శాస్త్రవేత్త మాన్యశ్రీ కాన్సీరామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఆకే పోగు వనమూలయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు ఆదోని శాంత కుమార్, బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు సుధాకర్, మాజీ జిల్లా అధ్యక్షులు జై రాజ్, జిల్లా మాజీ కార్యదర్శులు ఎమ్మిగనూరు ఆరె కంటి చిన్న దేవదానం, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్మిగనూరు డి ఎర్రన్న, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న, కర్నూలు నగరం అసెంబ్లీ మాజీ అధ్యక్షులు మురళి తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు అంతర్జాతీయ బధిరుల వారోత్సవాలు





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండల కేంద్రంలోని కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు అంతర్జాతీయ బధిరుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము వైద్యాధికారి డాక్టర్ బి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి నాగరాజు మాట్లాడుతూ సమాజంలో వారి హక్కులను కాపాడాలని, వారిలో ఆత్మ స్థైరాన్ని నింపాలని, సమాజంలో వారిని గౌరవంగా చూడాలని వివరించారు ఈ సందర్భంగా టీచర్ సుజాత మాట్లాడుతూ బదిరులతో ఎలా మాట్లాడాలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వెంకటేశ్వర్లు ఈఎన్టీ వైద్య నిపుణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బాలికల బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, కోడుమూరు మండలానికి చెందిన ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా బాంబ్ స్క్వాడ్ పోలీసుల తనిఖీలు






మనగళం, కర్నూలు క్రైం : విజిబుల్ పోలీసింగ్ చేయాలని జిల్లా పోలీసులను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. ఈ మేరకు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా కర్నూలులో భారతదేశ ప్రధానమంత్రి పర్యటన సంధర్భంగా ప్రజల భద్రత , రక్షణలో అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు, రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎటువంటి నేరాలు జరగకుండా గస్తీని పటిష్ట చేశారు. పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు.

# సున్నిపెంటలో ఫారెస్ట్ అధికారులు అకస్మాత్తుగా తనిఖీలు,చిరుతపులి గోరు కణితి కొమ్ము లభ్యం





మన గళం : నంద్యాల జిల్లా సున్నిపెంట గ్రామంలో పాత సుండిపెంట నందు వై.చెన్నారెడ్డి ఇంట్లో చిరుత గోరు,కణిత కొమ్ము వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు చేయగా ఈ రెండు వన్యప్రాణుల వస్తువులుగా గుర్తించినట్లు ఫారెస్ట్ సబ్ డి ఎఫ్ ఓ భబిత కుమారి గురువారం నాడు వెల్లడించారు.ఆమె పత్రికా సమావేశంలో మాట్లాడుతూ

ఆత్మకూరు డిఎఫ్ఓ జి.విఘ్నేశ్ అప్పావు డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ ఆత్మకూరు వారికి ఇచ్చిన సమాచారము మేరకు సబ్ డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీశైలం వారి ఆధ్వర్యంలో యం.పరమేశులు, ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీశైలం రేంజ్, మరియు కుమారి ప్రణతి భాయి, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఆత్మకూరు వారు సిబ్బందితో కలసి పాత సున్నిపెంటలో తనిఖీలు నిర్వహించడం జరిగినది.ఈ తనిఖీలో వై. చెన్నరెడ్డి అనే వ్యక్తి గృహమునందు ఒక చిరుత పులి గోరు మరియు కణితి యొక్క కొమ్ము దొరికినవి కావున ఇతనిపై కేసు నమోదు చేశామని వైల్డ్ ప్రొటెక్షన్ చట్టం కింద 9,39,44,49/3 సెక్షన్లను విధించామని అన్నారు.అటవీ వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం ఇవి కలిగి వుండడం నేరము, అందువలన ప్రజలందరికి తెలియజేయడం ఏమనగా వన్యప్రాణులకు సంబంధించిన వస్తువులు ఏవైనా ఉన్నచో అనగా చర్మము, కొమ్ములు, గోర్లు, దంతములు మొదలైనవి వాటిని తీసుకోని వచ్చి ఫారెస్ట్ అధికారులకు స్వాధీన పరచవలెను, లేనిచో అటవీ వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం ఇలాంటివి ఉన్నచో కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ ఆర్ ఓ పరమేశులు తెలిపారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామాలలో ఇలాంటి వస్తువులు ఏవైనా ఉన్నచో వెంటనే ఫారెస్ట్ అధికారులకు తెలపాలన్నారు.పూర్వికులు వద్ద ఉన్న వన్య ప్రాణుల వస్తువులు ఏవైనా ఉన్నచో అటవీ శాఖ వారికి అప్ప



చెప్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. డిఆర్ఓ బషీర్ అహ్మద్,ఎఫ్ ఎస్ ఓ మదన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్న వారితో కలెక్టర్ భోజనం బాగుందా, రుచిగా వండుతున్నారా, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా అని ఆరా తీశారు. బాగుందని భోజనం చేస్తున్న వారు సమాధానం ఇచ్చారు. ఆ సందర్భంగా వండిన పదార్థాలను పరిశీలించారు. భోజనం నాణ్యతగా ఉండాలని, రుచితో పాటు శుచిగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సరైన సమయానికి అన్న క్యాంటీన్ తెరవాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక


# సంపాదకీయం

వ్యసనపు బాటిల్ మూసుకుపోవాలి
– ధగ్గు మందు నిషేధం సమాజానికి ఇచ్చిన హెచ్చరిక

దేశం అభివృద్ధి వైపు నడుస్తున్నప్పటికీ మన చుట్టూ ఒక్కొక్కరు మెల్లగా తేడాగా మారిపోతున్నా అది బహుశా అందరికి కనిపించట్లేదు. పిల్లల గుండెల్లో కలడి ఎదిగే ఆశలు, తల్లిదండ్రుల నిమ్మతనం, కుటుంబపు ఆహ్లాదయిఈ అన్ని విషయాలకు మధ్య ఓ చిన్న బాటిల్ ఒకింతమే తుపాకీలా మారి ఉనికిని తొలగిస్తోంది. మొదట వైద్యుల సూచనతో తీసుకునే కొన్నిరెప్పల మందులు, మరికొన్నారోజుల్లో అలవాటుగా మారి, ఆ తరువాత దారుణమైన మత్తు బంధాలలోకి తడిపేస్తున్నాయి. అది కోడైన్ వంటి సాధారణంగా "ధగ్గు తగ్గించే" పనికే ఇచ్చే పదార్థాల వల్ల జరుగుతుందిబీ కానీ అదే పదార్థం తెలివితేట మనసుల్లో నాశనం చేస్తూ, జీవితాన్ని చిన్నచిన్న పథాల నుంచి పతనానికి తీసుకెళ్తుంది. ఒకప్పుడు సానుకూలంగా, అవసరానికి వార్పడిన ఈ ఔషధాలు ఇప్పుడు నల్లబజార్‌కు, ఫ్రెండ్స్ మధ్య గోష్టిగా పిచ్చెక్కే వస్తువులుగా మార్తాయి. బట్టల్లో దాగించే గ్లాస్ బాటిళ్లు, పక్కా చుట్టుపక్కల పంచుకునే చప్పట్లు, ఒక స్మాల్ డోస్‌లోనే మొదలయ్యే మితిమీరని అనుసరణఇవన్నీ సామాన్య సంస్కృతిలో బయటకు రాని ప్రమాదకరం. మొదట "ఒకసారి ట్రై చేస్తాను" అన్నా పదివారాల తర్వాత అది రోజువారీ అవసరంగా మారిపోతోంది. విద్యార్థి పరీక్షల ఒత్తిడితో, ఉద్యోగి పనలో ఒత్తిడితో, కుటుంబ సమస్యల ???గా ఎంతోమంది ఈ దారిని ఎంచుకొంటున్నారు. పరిస్థితి ఇంత వరకే ఉండకూడదు. ఒక వ్యక్తి జీవితమే నశించకూడదు, ఆ సభ్యుడి చుట్టూ ఉన్న వారి జీవితాభిలాషలు, వారి ఆర్థిక జీవితం, వారి సామాజిక గౌరవం కూడా దెబ్బతింటాయి. ఒక్కరి బాధ ఒక్కరిని మించకండిఆ బాధ అనేక జీవితాలను స్పర్శిస్తుంది.

ప్రభుత్వం తీసుకున్న నిషేధ నిర్ణయం ఆవశ్యకమైనది. అది ఒక బాటిలోనున్న ప్రమాదాన్ని గుర్తించి ఆ బాటిల్‌పై తాళం వేయడమే కాదుబీ మన ఆజ్ఞను, మన బాధ్యతను పునరీకరించడానికి యొక్క సంకేతమూ. కానీ నిషేధం తాను మాత్రమే పరిష్కారం కాదు. నిషేధం అంటే ఒక కలుపు బండిల్ కట్టి ఆపేస్తే సమస్య ముగియిపోయిందని భావించడం పెద్ద ఉల్లాసం. వ్యసనం అదే భవిష్యత్తుకే దారితీస్తుంది ఎందుకంటే బాటిల్ మాత్రమే కాదు, దాన్ని తీసుకోవాలనే ఆలోచన వెనక ఉన్న మరింత లోతైన కారణాలు ఉన్నవి ం ఒత్తిడి, నిర్జీవకరమైన స్వభావాలు, కుటుంబ మద్దతు లేకపోవడం, ఉపాధ్యాయుల, మిత్రుల అచింతన. ఆ కారణాలను పరిష్కరించకపోతే బారి మారదు. సమాజం ఈ వ్యధను గౌరవంగా స్వీకరించాల్సిన అవసరం ఉంది. పాఠశాలల్లో చిన్న వయస్సు నుంచి అవగాహనా కార్యక్రమాలు చేయాలిబీ విద్యార్థులకు మాత్రమే కాదు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కూడా వ్యసన గుర్తింపులో శిక్షణ అవసరం. వైద్య వ్యవస్థ, ఫార్మసీల చెలామణీ విధానాలు కఠినంగా అమలు చేయాలిబీ రెసిపీలు, ఆన్‌లైన్ అమ్మకాలుఈ మాధ్యమాలన్నింటిని కఠిన ప్రమాణాలతో పర్యవేక్షించాలి. కొంతమంది అందరూ సహజంగా చెప్పే వాదను"పేదలకి మందులు ఎలా అందిస్తాం?"సరిగా ఉంది, కానీ సురక్షిత ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉంచుతూ నియంత్రణ చేయడం యొక్క మార్గమే దీని తటస్థ సమాధానం. ఆరోగ్యసేవలు, టెలిమెడిసిన్, తక్కువ ప్రమాదకరమైన క్యాచులుఇలాంటి ప్రత్యామ్నాయాలను ప్రజలకు చేరవేయాలి కాగా, నల్లబజార్ ఆపడానికి ఆచరణాత్మక చర్యలు తీసుకోవాలి. మమ్మల్ని వంటివి మార్కెట్‌లలో బినామీ పేర్ల తళు కుబలం, షెల్ఫ్‌లపై రెసిపీ లేకుండా అమ్మకయిఇవి అన్ని శాస్త్రీయమైన దృష్ట్యా హతప్రయత్నాలు. అందువల్ల నియంత్రణలు అమల్లో పెట్టినప్పుడు ఇన్స్పెక్షన్‌లు, పబ్లిక్–ఫార్మసీ పరిశీలనలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారముల పర్యవేక్షణ తప్పనిసరి. అదే సమయంలో యవరాజ్యాల విలువైన శక్తిని వినియోగించి, క్రీడలు, ఆర్ట్స్, కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా యువతను బాగుచేయడం కూడా అవసరం. ఒక యువకుడు తన ఉత్కంఠను, అతని మనస్కలహాన్నినే ఔషధాల్లో కదిలించుకోవడం కాకుండా, కొత్త మార్గాల్లో తన శక్తిని చూపించగలగాలి. కుటుంబ పాత్ర ముఖ్యం. తల్లిదండ్రుల మదిలో ఉండే ఓచి, విన్నపం, మద్దతుఅవి ఒక తప్పొప్పు నుండి బయటకు రాకుచేస్తాయి. యవతను విమర్శించకుండానే, ఆమెకు అసలైన సమస్యల గురించి మాట్లాడే సాధనాన్ని ఇస్తే, అలాంటి ఒక సంభాషణ చాల సంకల్పపరచగలదు. సమాజం అచింతనగా, వెనక వెళ్లి మనసుల్ని ఆవేదించేలా కాకుండా, సహాయార్థకంగా ఉండాలి. ఇకపై ఎంత నిషేధలు వచ్చినా, నిజమైన విజయం మన సంప్రదాయాల్లో, మన హృదయాల్లో మార్పు రావడంతోనే సాధ్యమవుతుంది. బాటిల్లు మూతపెట్టడం ఒక ప్రారంభంబీ కానీ మనసులు తెరవడం, ఆశలు ప్రమాదమండలాలైన మందుల బదులు సేవలపై పెట్టడం, యువతకు కొత్త అవకాసాలు ఇవ్వడం, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు అవసరమైన సమాచారం అందించడయిఇవి అన్ని కలిసినే దీర్ఘకాలిక విజయానికి దారి చూపుతాయి. ఒక చిన్న బాటిల్ వల్ల కోల్పోయే జీవితం ఒక్కటి కాదుబీ అది ఎన్నో కలల్ని, కుటుంబ బంధాలను, సమాజ శక్తిని పక్కన పెట్టేస్తుంది. అందుకే, బాటిల్‌పై ఉన్న నియంత్రణతో పాటు, ప్రతి ఒక్కరి హృదయంలోని బాధ్యత కూడా తేలికపెట్టాలి. మనం ఈ పిలుపును గట్టిగా గ్రహించి, చర్యలకు మారితేనే తరం ముఖంగా మారుతుంది.

## కోడుమూరు సబ్ రిజిస్టార్ కు తీవ్ర గాయాలు





కోడుమూరు సబ్ రిజిస్టర్ టి తేజోవతి ఫైల్ ఫోటో

మన గళం కోడుమూరు: కోడుమూరు సబ్ రిజిస్టార్ తేజవతికి కారు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యాయి. గురువారం ఉదయం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో వారి బందువులకు హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని హైదరాబాద్ నుండి కుటుంబం తో తిరిగి వస్తుండగా నేషనలహైవే పై మానవపాడు దగ్గర నాలుగు గంటల సమయం లో తెల్లవారుజామున కారు అదుపుతప్పి పల్టీ కొట్టి వాగులోకి దూసుకెళ్ళింది. ఈ ఘటనలో కోడుమూరు సబ్ రిజిస్టర్ తేజోవతి కు తీవ్రగాయాలయ్యాయి. మిగిలినవారికి స్వల్పగాయాలు అయ్యాయి. కర్నూల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు

# నెఫ్రోప్లస్ 500 క్లినిక్స్

మన గళం : డయాలసిస్ కేంద్రాల నిర్వహణ సంస్థ నెఫ్రోప్లస్ దూకుడు పెంచింది. భారత్‌తోపాటు నేపాల్, ఫిలిప్పీన్స్, ఉజ్బేకిస్తాన్‌లలో తన క్లినిక్స్‌ల సంఖ్యను 500కి పెంచుకున్నట్టు తాజాగా ప్రకటించింది. 2010లో తన తొలి క్లినిక్‌ను ప్రారంభించిన సంస్థ..కేవలం 15 ఏండ్లలోనే ఈ కీలక మైలురాయికి చేరుకోవడం విశేషం. ప్రస్తుతం ఈ నాలుగు దేశాల్లో ప్రతియేటా 33 వేలకు పైగా రోగులకు డయాలసిస్ నిర్వహిస్తున్నది. నిధుల సేకరణకోసం సంస్థ ఐపీవోకి రావడానికి స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి ఇటీవల దరఖాస్తు చేసుకున్నది. ఇందుకు సంబంధించి సెబీ ఇప్పటి వరకు అనుమతినివ్వలేదు. దేశవ్యాప్తంగా ద్వితీయ శ్రేణి నగరాల్లో 125 క్లినిక్‌లను నిర్వహిస్తున్న సంస్థ..218 క్లినిక్స్‌లను తృతీయ శ్రేణి నగరాల్లో ఏర్పాటు చేసింది. 1,642 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన సంస్థ%౫%132 డయాలసిస్ టెక్నిషన్లకు శిక్షణ కూడా ఇస్తున్నది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.755.81 కోట్ల ఆదాయంపై రూ.67.1 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఐపీవో ద్వారా సేకరించనున్న నిధుల్లో రూ.129 కోట్లను 167 నూతన డయాలసిస్ సెంటర్లను నెలకొల్పడానికి వినియోగించనున్నట్టు ప్రకటించింది.

## చేనేత కార్మికులకు నూతన నేస్తం 35000 ఇవ్వాలి: రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ






మన గళం కోడుమూరు: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో ఈ నెల 6, 7 తేదీలలో జరిగిన మహాసభలు చేనేత కార్మికులపై వారి అభివృద్ధి కొరకు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో కోడుమూరు పట్టణానికి చెందిన కామార్తి రాజు ను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్న సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ రాజుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో చేనేత కార్మికుల అభివృద్ధి కొరకు వారి సమస్యలపై చేసుకున్న తీర్మానాల కొరకు నిరంతరం కృషి చేయాలని అధ్యక్షులు రాజుని కోరారు. కర్నూలు జిల్లాలో కోడుమూరు, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో చేనేత కార్మికులు పెద్ద ఎత్తున ఉన్నారు చేనేత కార్మికులు నేసిన చీరకు గిట్టుబాటు ధర లేక ప్రభుత్వ సహకారం లేక చేనేత కార్మికులు కనుమరుగైపోతున్నారు ఇప్పటికైనా రాష్ట్ర, ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు ఆలోచించి చేనేత రంగం పైన చేనేత ముడి సరుకుల పైన జీఎస్టీ ని పూర్తిగా ఎత్తివేయాలని ఆయన అన్నారు అనంతరం రాజు మాట్లాడుతూ నాకు ఇచ్చినటువంటి ఈ బాధ్యత చేనేత కార్మికుల భవిష్యత్తు కొరకు ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గఫర్ మియా, సిఐటియు మండల అధ్యక్షులు వీరన్న, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మన్న, సిపిఎం పార్టీ నాయకులు టి వీరన్న గంగాధర్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న తపాల వ్యవస్థ ను అందరమూ కలిసి కాపాడుకోవాలి







మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా మండల కేంద్రంలోని స్థానిక నాగార్జున విద్యానిలయంలో ప్రపంచ తపాలా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

ముఖ్య అతిథులుగా : శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎద్దుల మహేశ్వర రెడ్డి, నాగార్జున విద్యానిలయం కరస్పాండెంట్ నాగార్జున యాదవ్ పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఎద్దుల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తపాలా వ్యవస్థ అంతరించి పోకుండా ప్రతి ఒక్కరు కలిసి కాపాడుకోవాలి అని అందరికీ పిలుపు నిచ్చారు, ప్రపంచ తపాలా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్ 9న జరుపుకుంటారు, ఇది ప్రపంచవ్యాప్తంగా తపాలా సేవల ప్రాముఖ్యతను, వాటి సామర్థ్యా న్ని తెలిపే రోజు. 1874లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్ స్థాపన వార్షికోత్సవం సందర్భంగా 1969లో దీనిని ప్రకటించారు . ఇంటర్నెట్ మరియు తక్షణ సందేశ సేవల యుగంలో, పోస్టల్ సేవలు కొంచెం వాడుకలో లేనట్లు అనిపించవచ్చు. అయితే, ఒక ప్రాంతం యొక్క కనెక్టివిటీలో పోస్టల్ వ్యవస్థ ఒక ముఖ్యమైన భాగం అని ఆయన వివరించారు . నాగార్జున యాదవ్ మాట్లాడుతూ పూర్వం మానవులు తపాలా వ్యవస్థను ఎలా ఉపయోగించే వారు పోస్టల్ కార్డును తపాలా బిళ్ల లను విద్యార్థులకు చూపించి దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి , రవితేజ, ఉదయ్, లక్ష్మన్న, వెంకటరమణ, రవి ప్రకాష్ , భారతి తదితరులు పాల్గొన్నారు

## చిత్తూరు జిల్లాలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం కు నిప్పు అంటించడం పై నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎంఎల్ఏ బొగ్గుల దస్తగిరి






మన గళం కోడుమూరు: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం కు నిప్పు అంటించడం పై కర్నూలు సిటీ పాత బస్టాండ్ సర్కిల్ నందు గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమంలో కొడుమూరు %మీూా% శ్రీ బొగ్గుల దస్తగిరి, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి తో పాటు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంతో రాజకీయం చేయడం వైసీపీకి అలవాటుగా మారిందన్నారు. గతంలో తూర్పు గోదావరి జిల్లాలో ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు చెప్పుల దండ వేసింది వైసీపీ నేత బురుపుల బాబ్జీ. ఇప్పుడు చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టింది కూడా వైసీపీ నేతే అని అన్నారు.రెండు చోట్లా ఆ నేరాలను టీడీపీకి అంటగట్టాలని చూసారు. కానీ సాంకేతిక సాక్ష్యాలతో అడ్డంగా దొరికిపోయారు. ఏం చేయాలో దిక్కు తోచక చివరికి దళితుల ఆరాధ్య దైవం అయినటువటువంటి డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేసిన ఈ ఘటన ప్రజలు అర్థం చేసుకున్నారని , స్వార్ధ రాజకీయాలకోసం ఇలాంటి ఘటనలు చేయడానికి ఎంత దుర్మార్గపు ఆలోచన చేశారో అందరికీ అర్థమైందన్నారు..దళితులను అవమానిస్తే వైసీపీ కి వచ్చిన 11 సీట్లు కూడా రానివ్వకుండా చేస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు దళితులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుంట్ల ఎస్సీ కాలనీవాసుల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





మన గళం ప్రకాశం జిల్లా దోర్నాల మండలం : దోర్నాల మండలం నల్లగుంట్ల ఎస్సీ పాలెంలో ఎన్నాళ్ళుగానో తాగునీటి సమస్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. వేసవికాలంలో బావులు ఎండిపోవడంతో ప్రజలు దూరప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వచ్చేది. ఈ సమస్యను ఎన్నికల సమయంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, దోర్నాల మండల పార్టీ అధ్యక్షుడు ఘంటా రమణారెడ్డి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తక్షణమే చర్యలు తీసుకుని గ్రామంలో కొత్త బోరు త్రవ్వింపజేశారు. తాజాగా ఆ బోరుకు మోటార్ అమర్చి నీటి సరఫరా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు మొద్దు తిరుపతి రావు ముందుండి సమన్వయం చేశారు. గ్రామస్తులు తమ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించి దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు ఘంటా రమణారెడ్డి, స్థానిక నాయకుడు మొద్దు తిరుపతి రావుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ మహిళలు, యువకులు సంతోషం వ్యక్తం చేస్తూ "మా గ్రామానికి నిజమైన ఉపశమనం లభించింది" అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

## హుసేనాపురం చెరువును సందర్శించిన ఎమ్మెల్యే కోట్ల





మన గళం ప్యాపిలి మండలంలోని హుసేనాపురం గ్రామ చెరువులోకి హంద్రీనీవా ప్రాజెక్ట్ నీరు చేరడంతో, డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గ్రామానికి వచ్చి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ, నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందో లేదో పరిశీలించారు. గ్రామ ప్రజలతో సమావేశమై, నీటి ప్రవాహం, నిల్వ సామర్థ్యం, మరియు రైతులకు అందే సాగు నీటి సౌకర్యాలపై సమగ్రంగా చర్చించారు. అలాగే, భవిష్యత్‌లో నీటి వృథా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గ్రామ ప్రజలు హంద్రీనీవా నీరు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ , ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## కటకానిపల్లి ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యకు ముగింపు౦ ఎరిక్షన్ బాబు చొరవతో బోరు ప్రారంభం








మన గళం ప్రకాశం జిల్లా : దోర్నాల మండలం కటకానిపల్లి గ్రామంలోని ఎస్సీ పాలెం ప్రజల సంవత్సరాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు చివరికి శాశ్వత పరిష్కారం లభించింది. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలో కొత్తగా తాగునీటి బోరును వేయించి ప్రజల దాహార్తిని తీర్చారు. ఈ బోరును గురువారం గ్రామంలో ఘనంగా ప్రారంభించిన ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రజల సౌకర్యాల కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధి పట్ల టీడీపీ కట్టుబడి ఉందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఇప్పుడు సంతోషం వ్యక్తం చేస్తూ ఎరిక్షన్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అభ్యర్థనతో ప్రారంభమైన ఈ బోరు వారి జీవితాల్లో నీటి కొరత సమస్యను ముగించిందని పేర్కొన్నారు.

## 'ఫోర్బ్స్ టాప్ 10లో ఏకైక మహిళ: సావిత్రి జిందాల్"



మన గళం భారత్‌లో అత్యంత సంపన్న మహిళగా మరోసారి ఓపీ జిందాల్ గ్రూపు ఓనర్ సావిత్రి జిందాల్ నిలిచారు. భారత్‌లోని 100 మంది సంపన్నుల జాబితాను ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసింది. ఈ జాబితాలో దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా సావిత్రి జిందాల్ నిలిచారు. అంతేకాదు, టాప్ 10 భారత బిలియనీర్లలో ఉన్న ఏకైక మహిళ ఆమే కావడం విశేషం. ఫోర్బ్స్ విడుదల చేసిన జాబితాలో ముకేశ్ అంబానీ 105 బిలియన్ డాలర్లతో ఫస్ట్ ప్లేస్‌ను సొంతం చేసుకోగా, 92 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ రెండో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత సావిత్రి జిందాల్ 40 బిలియన్ డాలర్లతో మూడోస్థానాన్ని కైవసం చేసుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఆమె సంపద 3.5 బిలియన్ డాలర్లు తగ్గింది. అయినప్పటికీ భారత్‌లోనే అత్యంత సంపన్న మహిళగా సావిత్రి జిందాల్ కొనసాగుతున్నారు. భారతదేశంలోని అత్యంత సంపన్న మహిళల జాబితాలో సావిత్రి జిందాల్ పేరు అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. సావిత్రి జిందాల్.. ఓపీ జిందాల్ గ్రూపు ఓనర్‌గా ఉన్నారు. జిందాల్ గ్రూప్ భారీ వ్యాపారాన్ని ఆమె నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆమె హర్యానాలో ఎమ్మెల్యేగానూ కొనసాగుతున్నారు. స్టీల్, పవర్, సిమెట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో జిందాల్ గ్రూపు వ్యాపారాలున్నాయి. ఆ గ్రూపునకు సావిత్రి చైర్మెన్‌గా కొనసాగుతున్నారు. ఆమె భర్త ఓం ప్రకాశ్ జిందాల్ ఆ కంపెనీ స్థాపించారు. 2005లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఓపీ జిందాల్ ప్రాణాలు కోల్పోయారు. ఆయన మృతి తర్వాత వ్యాపారాన్ని నాలుగురు కుమారులకు విభజించారు. ముంబైలో ఉండే ఆమె కుమారుడు సజ్జన్ జిందాల్ .. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్, జేఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యాపారం చేస్తున్నాడు. ఎంజీ మోటారు ఇండియా ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలో 35 శాతం వాటా తీసుకున్నారు. ఢిల్లీలో నివసించే నవీన్ జిందాల్.. జిందాల్ స్టీల్, పవర్ చూసుకుంటున్నారు.

## ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులు మారడం లేదు




- రాష్ట్ర మంత్రి టి.జి భరత్
- అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కూటమి నేతలు

మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలు మారడం లేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని పాత బస్టాండులోని అంబేద్కర్ విగ్రహానికి కూటమి నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహాన్ని వైసీపీ నేతలు ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తి అన్నారు. రాష్ట్రంలో వైసీపీ నేతలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారన్నారు. అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే తప్పుచేయడానికి కూడా ఆలోచించే పరిస్థితి వస్తుందన్నారు. ప్రజలు వైసీపీ నేతల ఆగడాలన్నీ గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నష్టాల నుంచి లాభాల్లోకి స్టాక్ మార్కెట్లు..!




మన గళం : దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలను అధిగమించి.. లాభాల్లోకి దూసుకెళ్లాయి. అన్నిరంగాల్లో కొనుగోళ్లు జరిగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,900 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,667.68 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,247.73 పాయింట్లను తాకింది. చివరకు 398.45 పాయింట్ల లాభంతో 82,172.10 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం నిఫ్టీ 135.65 పాయింట్లు పెరిగి 25,181.80 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.75శాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడినవి హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లాభపడ్డాయి. టాటా కన్స్యూమర్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి, టైటాన్ కంపెనీ, భారతి ఎయిర్‌టెల్ నష్టపోయాయి. సీఈవో రాజీనామాతో ఓస్వాల్ ఆగ్రో మిల్స్ షేర్లు 3శాతం పడిపోయాయి. 1.2 మిలియన్ షేర్ల బ్లాక్ డీల్‌తో టాటా స్టీల్ షేర్లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. రూ.144 కోట్ల విజేత ప్రాజెక్ట్‌తో గరుడ కన్స్ట్రక్షన్ షేర్లు 5శాతం పెరిగాయి. రూ.303 కోట్ల విలువైన ఎగుమతి ఆర్డర్‌లతో హెచ్‌ఎఫ్‌సీఎల్ షేర్లు. రూ.290 కోట్ల ఈపీసీ ప్రాజెక్ట్‌ను దక్కించుకోవడంతో జీఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ షేర్లు 3.5శాతం వృద్ధిని నమోదు చేశాయి. క్యూ2 ఆదాయం 6.5శాతం పెరిగినప్పటికీ సెంకో గోల్డ్ షేర్లు 4శాతం పతనం కాగా.. ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ షేర్లు 4శాతం పెరిగాయి. హిందుస్తాన్ కాపర్, టాటా స్టీల్, ఎటర్నల్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఉషా మార్టిన్, ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్, ముత్తూట్ ఫైనాన్స్ వంటి 120 కి పైగా స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి. ఇక రూపాయి ప్రతికూలంగా ట్రేడవుతున్నది. ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి చేరింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 4 పైసలు తగ్గి 88.79 వద్ద ముగిసింది.

## ఫోర్బ్స్ కుబేరుల జాబితా.. మళ్లీ ముకేశ్ నంబర్-1

మన గళం : రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ మరోసారి ఫోర్బ్స్ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసిన భారత్‌లోని 100 మంది సంపన్నుల జాబితాలో ముకేశ్ అంబానీ ఫస్ట్ ప్లేస్‌ను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన సంపద 105 బిలియన్ డాలర్లుగా ఉంది. గతేడాదితో పోలిస్తే ముకేశ్ సంపద 12 శాతం క్షీణించింది. ఇక ముకేశ్ అంబానీ తర్వాత 92 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ రెండో స్థానంలో ఉన్నారు. %ర్రా% జిందాల్‌కు చెందిన సావిత్రి జిందాల్ 40 బిలియన్ డాలర్లతో మూడోస్థానంలో, టెలికం దిగ్గజం సునీల్ మిట్టల్ 34 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానంలో, టెక్ బిలియనీర్ శివ నాడార్ 33 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో నిలిచారు. 2025 ఫోర్బ్స్ జాబితాలో 100 మంది దేశీయ కుబేరుల సంపద విలువ 9 శాతం (100 బిలియన్ డాలర్లు) పడిపోయి 1 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఇందుకు పలు కారణాలు ఉన్నట్లు ఫోర్బ్స్ నివేదించింది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

తరువాయి భాగాము

# యువ..సారధి...
# ..ఉజ్వల..భవితకు...వారధి...






బి.ఇడి.విద్యార్థుల కోసం చేసిన పోరాటంలో 11 రోజుల పాటు కర్నూలు సబ్ జైల్ లో ఉండాల్సి వచ్చింది. దీంతో తాను చాలా బాధలు అనుభవించారు. ఇక అనందించిన సందర్భాలంటే..ఏబివిపి లో రాష్ట్ర స్థాయి పదవి పొందినప్పుడు, భాజపా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడుగా నియమితులైనప్పుడు, వ్యక్తిగతంగా తమకు కుమారుడు జన్మించినప్పుడు.

సినిమాలు : చూస్తుంటారు. అయితే..సమాజాన్ని ప్రభావితం చేసే సందేశాత్మక చిత్రాలను తరచుగా చూస్తుంటారు. లీడర్ లో రాణా,తమిళ హీరో విజయ్, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలను తాను ఎక్కువగా చూస్తుంటారు.

న(మె)చ్చిన..నాయకులు : ప్రధాని మోదీ, రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్,మంత్రి సత్యకుమార్, గతంలో ఫ్యాక్షన్ కు వ్యతిరేకంగా ఉద్యమించిన చల్లపల్లి నర్సింహారెడ్డిలు.






స్ఫూర్తి–ఆదర్శం : మనీషిని మనిషిగా తీర్చిదిద్దే ఏబివిపి లాంటి ఉదాత్త సంస్థయే.

బెస్ట్ ఫ్రెండ్స్ : తాను వ్యక్తిగతంగా అందరితోనూ కలుపుగోలుతనంగా ఉంటుంటారు. ఈ క్రమంలో తనకు అందరూ హితులే.సన్నిహితులే. అయితే..రాజేష్,సుభాన్,హరి,మహేంద్ర,సూర్య,నర్సిరెడ్డి,హరినాథరెడ్డి,నాగరాజు,గోపి,రాముడు, విజయ్.

లక్ష్యం..ప్రజాప్రతినిధి : తనకో లక్ష్యముంది. చిన్ననాటి నుంచి రాజకీయ నేపథ్యమున్న ఇంట పెరిగిన క్రమంలో తాను సైతం ప్రజాప్రతినిధిగా ఎదగాలన్నది..తన ఆకాంక్ష. తన తాత ఏఐసిసి మెంబర్ గా పని చేశారు. అంతే కాదు..ఎమ్మిగనూరు ఇంఛార్జ్ గనూ తాను విధులు నిర్వర్తించారు. తన రక్తంలోనే రాజకీయ నేపధ్యమున్న క్రమంలో ప్రజాప్రతినిధి కావాలన్నది...తన భావి లక్ష్యం. పదవి కాదు..ప్రజా సేవకే : తాను ప్రజాప్రతినిధి కావాలన్నది పదవి కోసం కాదు. ప్రజా సేవ మరింత ఎక్కువ స్థాయిలో చేయాలంటే పదవన్నది ఖచ్చితంగా ఉండాల్సిన అవసరముంది. అందుకే తాను ప్రజాప్రతినిధి కావాలని నిర్ణయించుకున్న...నిస్వార్థ సేవకుడాయన. విద్యార్థి సంఘు..నేత : తాను 2004లో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో చదువుతుండగా ఈనాడు విలేకరి మహేష్ అనే వ్యక్తి ద్వారా తాను ఏబివిపిలో చేరాడు. కళాశాల సమస్యలపై ఉద్యమించడం, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హాస్టళ్లలో సమస్యల పరిష్కారానికి శ్రమించడం చేశాడు. ఓ సాధారణ కార్యకర్తగా ఏబివిపిలో చేరిన తాను తన వ్యవహార శైలి ద్వారా మండల,డివిజన్,సిటి సెక్రటరి,డివిజన్ కార్యదర్శి,జిల్లా కో కన్వీనర్, కన్వీనర్,రాష్ట్ర సహ కార్యదర్శి,కార్యదర్శి,నేషనల్ ఇ.సి.మెంబర్ గా వివిధ హోదాల్లో 2017 దాకా ఏబివిపిలో సమర్థవంతమైన నేతగా విద్యార్థి రంగ సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు చేశారు. 2018 దాకా తన వ్యక్తిగత పనుల్లో దాదాపుగా ఏడాది కాలం పాటు ఏబివిపికి కొంత దూరమయ్యారు. 2018 నుంచి 2020 దాకా బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, ఒంగోలు జిల్లా ఇంఛార్జ్ గ పని చేశారు. కొంత సంస్థకు దూరమైనా ప్రజా క్షేత్రంలో రాయలసీమ ఉద్యమాల్లో సాగు,తాగు నీరు, నిధులు, హైకోర్టు, పెండింగ్ ప్రాజెక్టులు,పరిశ్రమలు,కర్నూలు పశ్చిమ ప్రాంత వలసలు..ఇలా అనేక సమస్యల పరిష్కారానికి తన వంతు విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం తాజాగా..2025,అక్టోబర్ 6న..బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా ఆట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. భవిష్యత్..కార్యాచరణిదే : 2029 భాజాపా బలం పెంచడమే. రాష్ట్రంలో రాక్షసపాలన రాకూడదని కూటమి ద్వారానే ముందుకు వెళ్తూ బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా,యువత,విద్యార్థులకు భాజపా చేసే ప్రజోపయోగ పథకాలను,ప్రజలకు చేకూరుతున్న లబ్దిని వివరిస్తూ, జిఎస్టీ నిబంధనల సడలింపు ద్వారా ప్రజలకు చేకూరే ప్రయోజనాలు 18 ప్లస్ వారికి వివరిస్తూ, కుల,ప్రజా సంఘాలందరినీ కలుపుకకుని..ముందుకు సాగుతూ..కేంద్రం రాష్టానికి ఎంత నిధులిస్తుందో, ఏ,ఏ వర్గాలకు తద్వారా లబ్ది చేకూరుతుందో అందరికీ వివరిస్తూ...ముందుకు వెళ్లడమే. పదవికి..అన్ని విధాలుగా..అర్హుడే : బిజెవైఎం రాష్ట్ర అధ్యక్ష పదవికి తాను నిస్సందేహంగా..అన్ని విధాలుగా..అర్హుడే. ఎందుకంటే..మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన తాను చేసిన ప్రజా పోరాటాలు,ఉద్యమ ప్రస్థానం,ప్రభుత్వాలకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు,ఈ క్రమంలో తనపై నమోదైన కేసులు,జైలు జీవితం...ఇవన్నీవెరసి..తనకు...బిజెవైఎం రాష్ట్ర అధ్యక్ష్య పదవిని వరించేలా చేసింది. కేసులె(న్నె)న్నో : ఉద్యమ ప్రస్థానంలో తనపై రాష్ట్ర వ్యాప్తంగా 2004 నుంచి 2020 దాకా 35 కేసులు నమోదయ్యాయి. 29 కేసులు కొట్టి వేయగా, ఇప్పటికీ కొన్ని కేసులున్నాయి. కర్నూలు కలెక్టరేట్ విధ్వంసం, బి.ఇడి.విద్యార్థుల కోసం చేసిన ఉద్యమాలు, 11 రోజుల సబ్ జైలు జీవితం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైంది. కర్నూలు నుంచి శ్రీకాకుళం దాకా పర్యటించి..చేసిన పోరాటాలు...తనకెంతో పేరు,ప్రతిష్టలతో పాటు, పలు సమస్యలు సైతం తెచ్చి పెట్టాయి. వీర..విధేయుడే : భాజపాలో వర్గపోరు లేదా..? అని ప్రశ్నిస్తే...సొంతింట్లో,సొంత మనుషుల్లోనే..వర్గాలు,విభేదాలన్నవి అత్యంత సహజమని చెబుతారాయన. అలాంటిది..ఇంత పెద్ద పార్టీలో కొన్ని మనస్పర్థలు,కొందరిలో ఉండడం..తప్పా..? అని ప్రశ్నిస్తారాయన. తమ పార్టీలో మనిషి శాశ్వతం కాదని, ఇచ్చిన బాధ్యతను అందరూ...సక్రమంగా నిర్వర్తిస్తే..సమస్యలుండవంటారాయన. అందరూ పార్టీలో కలిసికట్టుగా పని చేస్తూ,రాష్ట్రంలో భాజపాను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమంటోన్న తాను..పార్టీకి, పార్టీ అధిష్టానానికి..వీర విధేయుడే. నిరంతర..సేవకుడే : తన పరిధిలో తాను అవసరార్థులకు, బాధితులకు సహకరించేందుకు, తగిన చేయూతను అందించేందుకు సదా సంసిద్ధుడిగా ఉంటాడాయన. తనను ఎవ్వరైనా కర్నూలు నగరంలోని బిర్లా గేట్ లో ఉన్న తన కార్యాలయంలో నేరుగా కలువవచ్చంటారాయన. అలా వీలు కాని పక్షంలో తన మొబైల్ నెంబర్ : 97039 81951లో నైనా ఎవ్వరైనా, ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చంటోన్న..తాను..నిస్సందేహంగా...ఓ..మానవతావాది. యువతకు...సందేశం : యువత..ఆలోచనా పరిధిలో సమూల మార్పులు రావాలని చెబుతారాయన. స్థిరమైన లక్ష్యమన్నది లేకపోతే జీవితంలో స్థిరత్వమన్నది...సాధ్యపడదని, లక్ష్యసాధనకు..శ్రమించి, వాటిని సాధించి, జీవితాల్లో స్థిరపడి, తమ పరిధిలో సమాజ సేవలో తరించాలని,దీంతో పాటు పెద్దలను గౌరవిస్తూ, విలువలను పాటిస్తూ...సాగాలని సూచిస్తున్న...తాను...యువతకు..మార్గదర్శే. బలవన్మరణాలు..భవితకు..చేటు : ఆత్మహత్యలన్నవి..అన్నిటికీ చేటంటారాయన. ప్రస్తుత ఆధునిక యుగాన మహిళలకు అన్ని విధాలుగా అవకాశాలన్నవి అంది వస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని,ఆర్థిక స్వావలంబనను సాధించి, జీవితాల్లో వెలుగులు నింపుకోవాలంటారాయన. అంతే కాదు..ఆశల జూదంగా మారిన వ్యవసాయంలో చేయూతందక..క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవడం తగదంటారాయన. ఇంతటి ఉదాత్త భావనలున్న తాను...ఓ..మహిళాభ్యుదయవాదే, మరో...రైతన్నల పక్షపాతే. జీవితాశయం : రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వచ్చేంతవరకు అహర్నిశలు శ్రమించడం, భాజపా కార్యకర్తలకు అన్ని విధాలుగా అండ,దండలందించడం, మరీ ముఖ్యంగా..ప్రజా సేవలో..జీవిత చరమాంకం దాకా..కొనసాగడమే తన..జీవితాశయమంటోన్న..తాను...ఓ..మనసున్న...మనిషి.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక
కర్నూల్ న్యూస్
శుక్రవారం
10 - 10 - 2025


# యువ..సారధి...
# ..ఉజ్వల..భవితకు...వారధి...

- మధ్య తరగతి కుటుంబాన జన్మించాడు
- వ్యవసాయ నేపథ్యమున్న ఇంట పెరిగాడు
- తల్లి,దండ్రుల నుంచి ఆదర్శ భావాలను,నైతిక విలువలను వారసత్వంగా..పుణికి పుచ్చుకున్నాడు
- బాల్యం నుంచి స్వతహాగా మంచి..చదువరే
- ఉన్నత విద్యలను అభ్యసించాడు
- చిన్ననాటి నుంచి తనలో..నాయకత్వ లక్షణాలు..మెండు
- విద్యార్థి సంఘాన కార్యకర్తగ..చేరి,తన తెగువతో... సమర్థుడైన నేతగ..ఎదిగాడు
- ఉద్యమ ప్రస్థానాన...ఖాకీ..కరకు..పదఘట్టనల కింద..నలిగాడు
- బెదిరింపులెదురయ్యాయి..ప్రలోభాలు...వచ్చాయి
- కేసులూ...వే(బా)ధించాయి
- అయినా..వెరవలేదు,వెనుకంజేయనూ..లేదు
- అలుపెరుగని..తన..పోరాట పటిమ...పార్టీ అధిష్టానం చెంతకు...చేరింది
- పలు పదవులు ఎదురొచ్చి..స్వాగతించాయి
- పదవులను స్వీకరించి, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ.. ఆ పదవులకే..వన్నె..తెచ్చిన...ధీశాలి
- **2029** నాటికి ఏ.పి.లో భాజపా కూటమి పట్టు పెంచడమే.. తన..కర్తవ్యమంటోన్న...పార్టీ..వీర విధేయుడు
- ప్రజా సేవకే...తప్పు...తనకు పదవన్నది...ముఖ్యం కాదంటోన్న..సత్యవాది
- అవసరార్థుల సేవకు..అనుక్షణం..సంసిద్ధమంటోన్న...సేవా తత్పరుడు
- నిర్ణీత లక్ష్యాలను సాధించి,జీవితాన స్థిరపడి, తమ యవంతు బాధ్యతగ.. సమాజ సేవకుపక్రమించాలని యువతకు సూచిస్తున్న..మార్గదర్శి
- క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడి, జీవితాలను చేజేతులా.. నాశనం చేసుకోరాదంటోన్న..మహిళాభ్యుదయవాది, రైతన్నల పక్షపాతి
- ప్రజా సేవలో జీవిత చరమాంకం దాకా నిరంతరం కొనసాగడమే జీవితాశయమంటోన్న..ప్రజాహితైషి

...నిగర్వి,నిరాడంబరుడు,సదాశయ సంపన్నుడు,అలుపెరుగని ఉద్యమ నేత, రాష్ట్ర బి.జె.వై.ఎం.నూతన అధ్యక్షుడు..సోలహాళ్ళి సునీల్ రెడ్డి..జీవిత విజయ ప్రస్థానమిది...

(యస్.,బి.నందకిషోర్,సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ నెంబర్ : **80087 88416**)

**...పార్టీ..బలోపేతమే..తన..లక్ష్యం,పార్టీ పటిష్టతే..తన..ధ్యేయం...**
**...అధిష్టానం..ఆదేశాలను త్రికరణశుద్ధిగ..ఆచరించేందుకే....అహర్నిశలు..ప్రాధాన్యమిచ్చే...అలుపెరుగని..పోరాట యోధుడు...**
**...తెగువే..తన..బలం...నమ్మి..వంచించబడడం..తన..బలహీనత...**





(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : ”...మారుమూల..కుగ్రామాన జన్మించిన...ఆ యువకుడు..అనూహ్యంగా..ఎదిగాడు. పట్టుమని రెండు పదుల వయస్సైనా నిండనంతనే...తానెవ్వరికీ తీసిపోనని...నిరూపించాడు..అంటే ఆ ఎదుగుదల వెనుక అంతులేని కఠోర దీక్ష ఉంది. చెప్పనలవి గాని..వెతలున్నాయి..అంతేనా..? ఉన్న ఊరిని, కన్న వారిని వదలి,సమాజ సేవకుపక్రమించిన నేపథ్యంలో..ఎన్నో అవరోధాలు తనకు ఎదురయ్యాయి.
మరె(న్నె)న్నో..అవాంతరాలూ..ఎదురొచ్చాయి. అయితే..ఆరంభం నుంచి ఆదర్శప్రాయులైన తమ కుటుంబ పెద్దల నుంచి నిబద్ధత,చిత్తశుద్ధి,అంకితభావం, అలవిగాని పోరాట పటిమలను వారసత్వంగా పొందిన తాను..ఎందుకూ వెరువ లేదు, మరెవ్వరినో చూసి, వెనుకంజేయనూ..లేదు. సంద్రాన ఉవ్వెత్తున ఎగిసిపడే కెరటంలా, గోడకు కొట్టిన బంతిలా తిరిగి..అదే..వేగంతో, అదే..మనోనిబ్బరంతో..ముందడుగేశాడు. ఉద్యమ ప్రస్థానాన..సమస్యలెన్నెదురైనా..క్రమ,క్రమంగా వాటిని..ఒక్కొక్కటిగా అధిగమిస్తూ..మున్ముందుకు సాగుతూ...నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ధారపోస్తానంటూ...సాగాడు. కాబట్టే..ఓ సాధారణ..కార్యకర్తగ ఆరంభమైన తన విజయ ప్రస్థానం..అంచలంచెలుగ ఎదిగి, మండల,డివిజన్,సిటి,రాష్ట్ర..స్థాయిని చేరుకుని, ఏకంగా రాష్ట్ర అధ్యక్ష్య పదవే ఎదురొచ్చి,స్వాగతించేలా చేసేసింది. తానే..రాష్ట్ర బి.జె.వై.ఎం.నూతన అధ్యక్షుడు సోలహాళ్ళి సునీల్ రెడ్డి...తన జీవిత నేపథ్యంలోని పలు విశేషాల సమాహారం..మన గళం పాఠకులకు..ప్రత్యేకం...“

స్వగతం :

పూర్తి పేరు : సోలహాళ్ళి సునీల్ రెడ్డి

తల్లి,దండ్రులు : సులోచనమ్మ,సాయినాథ్ రెడ్డి దంపతులు

స్వస్థలం : మంత్రాలయం మండలం,సోలహాళ్లి గ్రామం,కర్నూలు జిల్లా

పుట్టిన తేదీ : 18.06.1990

కుటుంబ నేపథ్యం : గతంలో ఓ మాదిరి భూస్వామ్య కుటుంబమే. అయితే ల్యాండ్ సీలింగ్ కింద స్వచ్ఛందంగా తమ కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి తమ భూములను ధారాదత్తం చేసి, తమ నిబద్ధతను నిరూపించుకున్నారు. ప్రస్తుతం 30 ఎకరాల వ్యవసాయ భూమి వారికుంది. తన తండ్రి వ్యవసాయం చేస్తుండగా, తన తల్లి కుటుంబ కార్యకలాపాల నిర్వర్తణలో తన తండ్రికి సహాయ,సహకారాలను అందజేస్తున్నారు. వారు వారి తల్లి,దండ్రులకు మొత్తం ఇద్దరు సంతానం. సంతానంలో తాను పెద్దవాడిగా జన్మించాడాయన. తనకో సోదరుడున్నాడు.

కుటుంబం : వారికి 2020 మార్చి,5న వివాహమైంది. తన జీవిత సహధర్మచారిణి పేరు శైలజ, తాను నిత్యం తన భర్త పార్టీ,సామాజిక సేవా కార్యక్రమాల్లో బిజీగా ఉంటోన్న నేపథ్యంలో కుటుంబ కార్యకలాపాల విషయంలో చేదోడు,వాదోడుగా ఉంటున్నారు. ఆ దంపతులకు ఒక్కరే సంతానం. వారి కుమారుడి పేరు రిష్విక్ రెడ్డి.

విద్యాభ్యాసం : తాను 9వ తరగతి దాకా ఆదోనిలో, 10వ తరగతి విద్యానగర్ గ్రామంలో, ఇంటర్,డిగ్రీ కోర్సులను ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్,జ్యోతిర్మయి కళాశాల నుంచి పూర్తి చేశారు. యం.బి.ఏ.కోర్సును తిరుపతి ఎస్వీ యూనివర్శటీలో చదివారు. యం.సి.జె. కోర్సును హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నుంచి, యం.ఎస్.డబ్ల్యూ కోర్సును తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ నుంచి పూర్త చేశారు.

బాల్యం నుంచి మంచి..చదువరే : తాను స్వతహాగా చిన్ననాటి నుంచి విద్యార్జనలో మంచి చదువరే. తరగతి గదుల్లో అన్నింటా, అందరిలోనూ ముందంజలో ఉండేందుకు ప్రాధాన్యమిచ్చేవారాయన. ఈ నేపథ్యంలో తన సహాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల మన్ననలను ఆయన పొందగలిగారు.

వ్యాపారవేత్తగనూ....రాణించారు : తన విద్యాభ్యాసానంతరం జీవనోపాధికి వ్యాపార రంగాన్ని ఆయన ఎంచుకున్నారు. సోలార్,అగ్రికల్చర్ రంగాల్లో తాను వ్యాపారం చేశారు. అంతే కాకుండా యువతలో స్కిల్స్ పెంపొందించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో శిక్షణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ క్రమంలో కర్నూలు జిల్లాలో 8 వేల మందికి, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మరో 14 వేల మందికి తగిన శిక్షణను అందజేసి, నిరుద్యోగ నిర్మూలనా సత్కార్యంలో తాను సైతం భాగస్వామమియై..తాను కేవలం ఓ వ్యాపార వేత్తనే కాదు...సమాజ హితైషిని సైతమంటూ..నిరూపించుకున్నారు.

రుచి-అభిరుచి : తాను సాత్వికాహారాన్ని ఎక్కువగా ఇష్టపడతారు. అన్నం,పప్పు,అప్పుడప్పుడూ మాంసాహారాన్ని తీసుకుంటారు. ఇక అభిరుచులంటే..హార్ట్ వర్క్ చేయడమే. న్యూస్ చూడడం, వాకింగ్, ప్రముఖుల ఉపన్యాసాలు వినడం, పుస్తక పఠనమే.

బాధ-ఆనందం : విద్యార్థి సంఘ నేతగా ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఉండగా అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో 2 రోజులు పోలీస్ స్టేషన్లో ఉండాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో తన తల్లి,దండ్రుల ఆవేదన చూసి, తానెంతో బాధపడ్డారు.

7లో








Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310